సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 19 నవంబర్ 2023 పేజీలు 8

# మీరు కష్టాల్లో ఉన్నపుడు మీతో గణేష్ బిగాల ఉన్నాడు...

**నిజామాబాద్ నగరం లో రెండు చోట్ల మంత్రి వర్యులు**

**తన్నీరు హరీష్ రావు రోడ్ షో...**





నిజామాబాద్ ,నవంబర్ 18(సూర్య న్యూస్)నిజామాబాద్ నగరం లోని అన్న తమ్ముళ్లకు అక్క చెల్లెళ్లకు పేరు పేరు న నమస్కారాలు...ఓటు అంటే ముడొొద్దుల పండుగ కాదు 5 సంవత్సరాల మన భవిషత్తు...ప్రలోభాలకు లోబడి ఓటు వేయకూడదు...గణేష్ బిగాల కి కరోన వచ్చిన గల్లీ గల్లీ కి తిరిగి ధైర్యం చెప్పిండు...మీకు అన్నం పెట్టి కడుపులో పెట్టుకొని చూసుకుండు...
ఒకప్పుడు నిజామాబాద్ నాటికీ నేటికి తేడా ఎంత మారింది..గణేష్ బిగాల గారు నాలుగు దిక్కుల వైకుంతదామలు కట్టిండు...రోడ్లు పెద్దగా చేసిండు-జంక్షన్లు కట్టిండు...పార్కులు నిర్మించిండు...రఘునాథ చెరువుని ఎంత మంచిగా చేసిండు...బతుకమ్మ పండుగ నాడు కన్నుల పండుగ చేసిండు...
ఒకప్పుడు నేను రాను సర్కారు దవాఖానకు అంటే...గణేష్ బిగాల గారు నిజామాబాద్ దవాఖానకు కోట్లాడి నిధులు తీసుకవచ్చినాకా పోదాం బిడ్డ సర్కారు దవాఖానకు అంటున్నారు.నిజామాబాద్ దవాఖానకు సిటీ స్కాన్,క్యాథ్ ల్యాబ్ మందులు వసతులు అన్ని గణేష్ బిగాల గారు తెచ్చారు.ఆరోగ్య శ్రీ ద్వారా మన ప్రభుత్వ ఆసుపత్రిలో మోకాలు ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తున్నాము.ప్రభుత్వ ఆసుపత్రి లో డెలివరీ అయితే కేసీఆర్ కిట్,మందులు ఇచ్చి ఇంటికి పంపుతున్నాము.ఒకప్పుడు ఎండ కాలం లో నిజామాబాద్ నగరం లో మహిళలు మంచి నీటి ట్యాంకర్ల వెంట పోతుండే...మన ప్రభుత్వం వచ్చినాకా ఎండ కాలం అయిన వాన కాలం అయిన ప్రతి ఇంటికి శుద్ధి చేసిన మంచినీరు అందిస్తున్నాము.మన కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాక మన కష్టాలు తిరాయి-మన బతుకులు మారాయి.200 ఉన్న పింఛన్ 1000 చేసిండు 1000 రూ.లను 2000 చేసిండు గణేష్ బిగాల గెలిస్తే 5000 చేస్తాము.మహిళల కోసం కేసీఆర్ కిట్,న్యూట్రీషన్ కిట్,ఆరోగ్య లక్ష్మీ గృహ లక్ష్మి ఇచ్చాము.ఇపుడు సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు 3000 రూ.ల భృతిని ఇవ్వబోతున్నాము.బిజెపి పార్టీ ఒక్క మంచి పని అన్న చేసిందా?గరిబోళ్లను పట్టించుకుందా?400 రూ.ల.సిలిండర్ ని 1200 చేసింద్రు!మన ప్రభుత్వం వస్తే సిలిండర్ ని 400 రూ.లకే అందిస్తాము.
మీరు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి!ఓటు మన తలరాతని ,భవిషత్తు ని నిర్ణయించేది.ఏ పార్టీ వాళ్ళు చెప్పేది నిజమెంత ? ఏ పార్టీకి ఓటు వేస్తే మన భవిషత్తు బాగుంటుంది గుండె మీద చేయి వేసి ఓటు వేయండి.
మీరు కష్టాల్లో ఉన్నపుడు మీతో ఎవరున్నారు?మీరు దుఃఖం లో ఉన్నపుడు ఎవరున్నారు?మీ కష్ట సుఖల్లో ఉన్నది కేవలం గణేష్ బిగాల గారు మాత్రమే.
ఒక్క సారి ఆలోచన చేయండి!కేసీఆర్ ని గెలిపిస్తే మనం బాగుపడుతాం, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మనం బాధ పడుతం.కాబట్టి నవంబర్ 30 తారీకు కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ , మాజీ మేయర్ ఆకుల సుజాత ,మాజీ నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్, సత్య ప్రకాష్,సిర్ప రాజు,యెనుగందుల మురళి, డివిజన్ కార్పొరేటర్లు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది అగాధపు హామీల మేనిఫెస్టో..



**రుణమాఫీ అందరికీ అందితీరుతుంది..నాది బాధ్యతలిగత**

**పార్టీల పాలనలో పంటలు పూర్తిగా ఎప్పుడూ పండలేదు..**

**వాళ్లు తోట కరెంటు ఇయ్యలేదు.. ఇంటి కరెంటూ ఇయ్యలేదు..**

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తానే సీఎంనని చెప్పుకుంటున్న రేవంత్‌కు కరెంటు మీద కనీస అవగాహన ఉందా..?**

**మూడు గంటల కరెంటు చాలని ఘంటాపథంగా చెప్పుకున్న రేవంత్.. ఆ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ పాతరోజులే.. కరెంటు కష్టాలే.. రైతులకు తిప్పలే..**



**-ముప్కాల్ మండలంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం..**

నిజామాబాద్, నవంబర్ 18 (సూర్య న్యూస్) కాంగ్రెస్ మేనిఫెస్టో అగాధపు హామీలతో ప్రజలను మోసపుచ్చే మేనిఫెస్టో అని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం వేంపల్లి, కొత్తపల్లి, నల్లూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కారు గుర్తుకే ఓటు వేసి బీఆరెస్‌నే గెలిపించాల్సిన ఆవశ్యకత ఎందుకున్నదో వివరించారు. తనకన్నా ముందు ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు గ్రామాల్లో పరిష్కరించని సమస్యలన్నింటినీ తాను పూర్తి చేశానన్నారు. గతంలో పని చేసిన వారు వేంపల్లికి,

మిగతా 2వ పేజీ లో...

# ఫ్రూట్ మార్కెట్ కాలనీలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తా...

**- కాంగ్రెస్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ...**





నిజామాబాద్, నవంబర్ 18 (సూర్య న్యూస్) బోధన్ రోడ్లో గల ఫ్రూట్ మార్కెట్ కాలనీలో చాలా సమస్యలు ఉన్నాయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ సమస్యలన్నీ తీరుస్తామని మీకు హామీ ఇస్తున్నాను అన్నారునిజామాబాదు అర్బన్ బోధన్ రోడ్డులోని ఫ్రూట్ మార్కెట్ లో కాలనీ లోని మహిళలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

మిగతా 2వ పేజీ లో...

## కాంగ్రెస్‌ది అగాధపు హామీల మేనిఫెస్టో..

నల్లూరుకు కొత్త సబ్ స్టేషన్లు మంజూరు చేయించలేకపోయాయని, తాను ఎమ్మెల్యేగా గెలవగానే సబ్ స్టేషన్లు మంజూరు చేయించానని గుర్తు చేశారు. గతంలో ఇటువంటి పనులు చేయని పార్టీలే మళ్లీ గెలిస్తే అభివృద్ధి వెనుకబడి పోతుందన్నారు. అందుకే కారు గుర్తుకు ఓటు వేసి తనను, కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అలవికాని హామీలతో అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. సీఎం కేసీఆర్ కాంగ్రెస్ వారిలాగా కాకుండా చెప్పింది చేశాడని, ఇప్పుడు చేయగలిగేవే చెబుతున్నారని అన్నారు. రుణమాఫీ రైతులందరికీ పూర్తి స్థాయిలో అందుతుందని, దీనిపై ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. కాంగ్రెస్ హయాంలో రైతుల బతుకులు ఘోరంగా ఉన్నా ఆ పార్టీ వారి బతుకుల్లో మార్పు తేవడానికి చేసిందేమీ లేదన్నారు. కరెంటు ఇవ్వలేకపోయారు... నీళ్లు ఇవ్వలేకపోయారని గుర్తు చేశారు. వారి హయాంలో రైతుల పంట ఎప్పుడు కూడా పూర్తిగా పండలేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు తోటకు కరెంటివ్వలేదు.. ఇంటికీ కరెంటివ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస పార్టీ అధికారంలో వస్తే తానే సీఎంను అవుతానని ప్రచారం చేసుకుంటున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి కరెంటు మీద ఏ మాత్రం అవగాహన లేదని మంత్రి ధ్వజమెత్తారు. అమెరికాలో, ఇక్కడా మూడు గంటల కరెంటు వ్యవసాయానికి చాలని ఘంటాపథంగా చెప్పుకుంటు తిరిగిన రేవంత్‌ను, ఆ పార్టీని అధికారంలోకి తెస్తే రైతులకు కష్టాలు తప్పవని, పాత రోజులే వస్తాయని ఆయన హితబోధ చేశారు. రైతుల వద్ద టెన్ హెచ్ పీ మోటర్లు ఉంటాయా..? కనీసం అవగాహ లేకుండా నోటికొచ్చింది మాట్లాడుతూ రైతులను, వ్యవసాయాన్ని చిన్నచూపు చూసేలా మాట్లాడిన రేవంత్‌ను , ఆ పార్టీని దరిదాపుల్లోకి కూడా రానీయొద్దని ఆయన పిలుపునిచ్చారు. ఓటును ఆశామాషీగా భావించకుండా రాష్ట్ర భవిష్యత్తును, ముఖ్యమంత్రి ఎవరు కావాలనేదాన్ని నిర్ణయించే ఓటు అని గుర్తించాలన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరో ఐదేండ్లు మీ కళ్లముందే మీకు అందుబాటులో ఉంటూ ఇదే తరహాలో అభివృద్ధిని అందిస్తానని హామీనిచ్చారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ఘన స్వాగతం లభించింది.

## ఫూట్ మార్కెట్ కాలనీలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తా...

షబ్బీర్ అలీ వారితో సమవేశం అయ్యి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ మహిళల సమస్యలు తెలుసు మీకోసం ప్రత్యేకమైన మహిళ డిక్లరేషన్ ప్రకటించారుమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం200 యూనిట్లు కరెంటు ఉచితంవృద్ధాప్య పింఛను కాకుండా మహిళలకు ప్రత్యేకంగా 2500 చేయూత.గృహలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే వంట గ్యాస్ అందించే స్కీము తీసుకువస్తున్నాంచదువుకునే విద్యార్థినులకు స్కూటీచదువుకునే పిల్లలకు ప్రత్యేకంగా ఐదు లక్షల వరకు సహాయంపేదల సంక్షేమాని కోసం చాలా స్కీములు తీసుకొస్తున్నాం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోండి మీ సమస్యలన్నీ పరిష్కరించుకోండి

### నిజామాబాద్ లో ఏటీఎం చోరీ యత్నం...



కంటేశ్వర్ నవంబర్ 18 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్ గల ఆంధ్ర యూనియన్ బ్యాంక్ ఏటీఎం చోరీకి పాల్పడ్డారు.శుక్రవారం రాత్రి 2 గంటల సమయంలో ఒక వ్యక్తి బ్యాగ్ లో ఏటిఎం పగల కొట్టడానికి ఆయుధాలు తీసుకొనివచ్చి మూసివేసిన షట్టర్ ను ఓపెన్ చేసి దానికి అడ్డుగా వున్నా గ్లాస్ ని పగలు గొట్టాడు.సుమారు 2 గంటల నుండి 4 గంటల వరకు ఏటీఎంని ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడు.కానీ అది ఓపెన్ కాకపోవడంతో అలాగే వదిలి వెళ్ళాడు.అయితే సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజ సమస్యలు తీర్చి సేవ చేయడానికి వచ్చా






### - బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, నవంబర్ 18 (సూర్య న్యూస్) నగరం లోని 43 వ డివిజన్ లోని సుభాష్ నగర్ రామాలయం నుంచి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ గారు ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సూర్యనారాయణ గారు మాట్లాడుతూ నేను రాజకీయాల్లో సేవ చేయడానికి వచ్చాను కమిషన్ లకోసమో లేక కబ్జాలు చేయడానికో రాలేదు అన్నారు సేవ చేయడమే నా డ్రీమ్ అన్నారు కాంగ్రెస్, %దీ‌నా% అభ్యర్థులు నాన్ లోకల్ అన్నారు నేను పక్క లోకల్ అన్నారు మీ సమస్యలు తెల్సిన వాడిని మిలో ఒకడిని నగరం లో డబుల్ బెడ్ రూమ్ లకోసం పోరాటం చేశాను అని అన్నారు కేంద్రంలో ని మోదీ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను పిడించింది అన్నారు బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే పేదల సమస్యల ని వారియొక్క బాధలను తీరుస్తాను అని అన్నారు నగరం లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు ఒక్క సారి నగరంలో నాకు అవకాశం ఇచ్చి కమలం పువ్వు కి ఓటేసి నన్ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు 43 వ డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున సూర్యనారాయణ గారిని ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి వినోద్ రెడ్డి, బిజ్జు మోహన్,జిల్లా ప్రదానా కార్యదర్శులు పోతంకర్ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు కార్పొరేటర్లు సుక్క మధు, మాస్టర్ శంకర్, ఎర్రం సుదీర్, మెట్టు విజయ్, పంచారెడ్డి ప్రవలిక, లావణ్య, డివిజన్ వాసులు పాల్గొన్నారు

# హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి సతీమణి అనన్య రెడ్డి ఇంటింటికి ఎన్నికల ప్రచారం

నిజామాబాద్ ,నవంబర్ 18(సూర్య న్యూస్) ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సతీమణి అనన్య రెడ్డి ఆర్మూర్ మండల కేంద్రంలోని 11 వ,12వ కౌన్సిల్ వార్డులలో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని, అలాగే హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె మహిళలను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలోమాజీ కౌన్సిలర్ శోభారాణి,శైలజ రెడ్డి, మమత రెడ్డి, ప్రేమలత, ఉషారాణి, చంద్రకళ,దీప,రామ్ రెడ్డి రాకేష్ రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు సిక్కు రాజేష్ భరత్ అభినయ్, ప్రసాద్, భాస్కర్,దాసు, నిఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు...



జంబి హనుమాన్ ఆలయ కమిటీ మాజీ చైర్మ న్ కోగుల పూల నర్సయ్య

నిజామాబాద్ ,నవంబర్ 18(సూర్య న్యూస్)ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోగుల పూల నర్సయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మారా చంద్రమోహన్, పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ ల ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆయనను ఆహ్వానించారు. గతంలో సర్వసమాజ్ అధ్యక్షునిగా పనిచేసిన పూల నర్సయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం ఇవ్వడం లేదని, నాయకులను పట్టించుకోవడంలేదని దీంతో తాను బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు కోల వెంకటేష్, పార్టీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, మీర్ మాజీద్, గిరి, మీసాల రవి, పెర్కిట్ ఆసిఫ్ తదితరులు ఉన్నారు.

## క్రైస్తవ సంఘ నాయకులు సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు





నిజామాబాద్, నవంబర్ 18 (సూర్య న్యూస్) నిజామాబాదు అర్బన్ నియోజకవర్గనికీ చెందిన దాదాపు 20 క్రైస్తవ సంఘాలుమొత్తం 20 చర్చిలుగిడ్డియన్స్ క్రీస్తు చర్చి.%% మొదలైన చర్చిల బాధ్యులు మహిళలు పెద్ద ఎత్తున నిజామాబాదు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ ని కలిసి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సెక్యులర్ పార్టీలకు మద్దతివ్వాలని నిర్ణయించుకున్నా మీ అందరికీ మనస్ఫూర్తిగా నా వందనాలురాష్ట్రంలో 85 లక్షల మంది క్రైస్తవులు ఉన్నారని, వీరిలో దాదాపు 50 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, 38 నుంచి 40 సీట్లను నిర్ణయించే సత్తా మీకు ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ గురించి ప్రత్యేకమైన డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది అన్నారు మీరు అందరూ కలిసికట్టుగా నా విజయానికి కృషి చేసి మీ సమస్యలు నాద్వారా పరిష్కరించుకోవాలని అన్నారునా గెలుపు కోసం ప్రార్థన చేసిన మీ అందరికీ ధన్యవాదాలు

## భరోసా ఇంటింటి ప్రచారం



బాన్సువాడ టౌన్, నవంబర్ 18(సూర్య మేజర్ న్యూస్): ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో, ప్రధాన పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. ఆయా పార్టీల అభ్యర్థులు నియోజకవర్గంలోని గ్రామాలు పర్యటిస్తూ రోడ్ షోలు, ఇంటింటి ప్రచారాలతో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు ఎవరు పని వారు చేసుకుంటుండగా, ఆయా పార్టీలకు చెందిన, ద్వితీయ శ్రేణి నేతలు తమ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రచారాలు ముమ్మరం చేశారు. శనివారం బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో భరాస అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. వార్డ్ కౌన్సిలర్ హైమద్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో భరాసా అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి అల్లుడు పెద్ద వెంకన్న పాల్గొనగా ఆయన ప్రతి ఒక్కరిని కలుస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బూతు ఇంచార్జ్లు. గురు వినయ్ కుమార్, పాత బాలకృష్ణ. వాహభు. శివ దయాల్ వర్మ. వెంకన్న సేటు. మీరా సేట్. వనం గంగాధర్. నరసన్న చారి. ఖయ్యూం. ఖలీల్ అడ్వకేట్. వెంకట్. అతిక్. గౌలిగూడ గంగాధర్ .శంకర్ నెంబర్. రైటర్ రాజు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎడపల్లి మండలం లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన వడ్డే మోహన్ రెడ్డి...





నిజామాబాద్, నవంబరు 18( సూర్య న్యూస్)అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎడపల్లి మండలంలో అంబెం,%ఖతీజా% క్యాంప్,దుబ్బతాండ, బ్రాహ్మణపల్లి, జైతపూర్,గ్రామంలో ప్రచారాన్ని ప్రారంభించిన బోధన్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డి మోహన్ రెడ్డి గారులి బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. అలాగే బిజెపికి ఓటు వేస్తె లాభం ఏంటో తెలియజేసారు,మన బోధన్ లో బిజెపిని గెలిపియాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ,సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్,ఎడపల్లి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్,మరియు సీనియర్ నాయకులు,వివిధ గ్రామాల ప్రధాన కార్యదర్శులు,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంచార్జ్ లు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ రూరల్ అభ్యర్థి ఆధ్వర్యంలో భారీ చేరికలు...

కంటేశ్వర్ నవంబర్ 18 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ రూరల్ అభ్యర్థి డాక్టర్:ఆర్.భూపతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం డిచ్ పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి, వెస్లీ నగర్,నాగ తాండ కు చెందిన 50 మంది సభ్యలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, గ్రామాలలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం







బీబీపేట్ (సూర్య మేనేజర్) మండల కేంద్రంలో శనివారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌హయాంలో కరెంట్ ఉంటే వార్త ఇప్పుడు కరెంట్ పోతే వార్త ఇది వాస్తవం. కాంగ్రెసోళ్ల గతంలో ఆరు గంటల కరెంట్ అన్నరు. ఎన్నడూ మూడు గంటలు దాటి ఇవ్వలేదు వ్యవసాయానికి. అర్ధరాత్రి వచ్చే కరెంట్ కోసం బావుల కాడికి పోయి ఆగమైన బతుకులు ఎన్నో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి.

ఇప్పుడు పుట్లకు పుట్లకు వడ్లు పండుతున్నాయి. ఇవాళ ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యపు రాశులు కనబడుతున్నాయి అని కేటీఆర్ తెలిపారు.

ఎవుసం తెలవని సన్నాసులకు ఓట్లేసి ఆగం అవుదామా

అసైన్డ్ భూముల మీద కూడా మీకే హక్కులు కల్పిస్తాం. కావాలంటే అమ్ముకోవచ్చు పిల్లలకు ఇచ్చుకోవచ్చు. బ్యాంకులో ఆ భూమి కాగితాలు పెట్టి లోన్లు కూడా తీసుకోవచ్చు. అసైన్డ్ భూములు ఉన్న దళితులు గిరిజనులకు మేలు జరుగుతది. రైతు ఎద్దు ఎవుసం తెలవని ఇలాంటి సన్నాసులకు ఓట్లేసి ఆగం అవుదామా లేదా కేసీఆర్‌ను గెలిపించుకుని ఎవుసం బాగు చేసుకుని మన బతుకులను బాగు చేసుకుందామా అనేది ఆలోచించి ఓటేయండి. కేసీఆర్ గెలిస్తే ప్రతి గ్రామానికి నిధుల వరద వస్తది. ముఖ్యమంత్రే మీ ఎమ్మెల్యే అయిన తర్వాత నిధులకు కొరత ఉండదు. వద్దించేటోడు మీ వ్యక్తి అయిన తర్వాత బంతిలో ఏక్కడ కూర్చున్నా మూలుగు బొక్క పడుతది. ఫాల్త్ గాడు వచ్చి చెప్పే ఫాల్త్ మాటలు నమ్ముతారా గల్లీతో సంబంధం లేనోడికి ఢిల్లీ మాట వినేటోడి తోటి పనులు అవుతాయా కేటీఆర్ ప్రశ్నించారు.

కామారెడ్డికి కేసీఆరే స్వయంగా కదిలి వచ్చిండు

కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు వస్తరని చెప్తరు. అట్ల ఇవాళ కామారెడ్డికి కేసీఆరే స్వయంగా కదిలి వచ్చిండు. మరి కామారెడ్డికి కేసీఆర్ వస్తే మీకు ఏం దోఖా ఉంటదో ఆలోచించండి. అన్ని సౌలత్‌లు వస్తాయి. అన్ని పనులు జరుగుతాయి. కెసిఆర్ గెలిస్తే సన్నబియ్యం ఇస్తామన్నారు. నేను గెలుస్తా. మావోళ్లు గెలిపిస్తరు అందులో మాకేం ఇబ్బంది లేదు కాని కేసీఆర్ వస్తే దశాబ్దాల దరిద్రం మొత్తం రెండేండ్లలోపోతుంది. కామారెడ్డి బాగుపడాలని కేసీఆర్‌ను ఆహ్వానించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంప గోవర్దన్, ఎంపీ బీబీ పాటిల్, సుభాష్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, ఎంపీపీ బాలమణి, వెంకట్ గౌడ్,వివిధ, గ్రామాల సర్పంచులు, గ్రామాల అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నలంద హైస్కూల్లో నేడు మాక్ ఎలక్షన్స్





ఆర్మూర్,నవంబర్ 18(సూర్య న్యూస్) ఆర్మూర్ లోని నలంద హై స్కూల్ లో ఈ రోజు విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ (మాదిరి ఎన్నికలు ) నిర్వహించారు. ఎన్నికల పట్ల అవగాహన కల్పించడం కోసం, ఓటు యొక్క ప్రాధాన్యత మరియు ఎన్నికల నియమావళి మరియు అభ్యర్థికి కావలసిన అర్హతలు, ఓటు హక్కు కు కావలసిన అర్హతలు, ఎలాంటి అభ్యర్థిని ఎన్నుకోవాలి. ఇలాంటి విషయాలు విద్యార్థి దశ నుంచే మా విద్యార్థులకు తెలియ జేయాలనే ఉద్దేశంతో ఈ మాక్ ఎలక్షన్స్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఈ రోజు మా పాఠశాలలో విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ నిర్వహించామని . ఈ ఎన్నికలను ప్రతి ఏటా నిర్వహించి ఇందులో విజయం సాధించిన విద్యార్థులను హెడ్ బాయ్,హెడ్ గర్ల్ గా నియమిస్తున్నామని పాఠశాల యాజమాన్యం ప్రసాద్ గారు సాగర్ గారు, తెలపడం జరిగింది. పాఠశాల యాజమాన్యం రిబ్బన్ కట్ చేసి ఎలక్షన్ ప్రారంభించి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. తర్వాత పాఠశాలలో ఉన్న ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. హెడ్ బాయ్ ఎలక్షన్లో భాగంగా అత్యధిక ఓట్లు సాధించి సింగారం లిఖిత్ హెడ్ బాయ్ గా ఎన్నికవ్వడం జరిగింది. హెడ్ గర్ల్ ఎలక్షన్లో భాగంగా మోర్తాడ్ పావని హెడ్ గర్ల్ గా ఎన్నికవ్వడం జరిగింది ఈ ఇద్దరు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సత్కరించి వారికి బాధ్యతలు అందజేయడం జరిగింది ఇట్టి ఎన్నికల్లో భాగంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని మాక్ ఎలక్షన్స్ విజయవంతంగా పూర్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో స్వచ్ఛందంగా చేరికలు



బాల్కొండ, నవంబర్ 18(సూర్య న్యూస్)బాల్కొండ నియోజకవర్గంలో శనివారం రోజున పలు గ్రామాల పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరికలు సంకేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గుండ్ల కార్తీక్ ఆధ్వర్యంలో మరో 30 మంది,భీంగల్ మండలం పల్లికొండ గ్రామానికి చెందిన బీఆరెస్ నాయకులు గంగాధర్, మహేశ్, రమేష్, లింబాద్రి,దశరథ్, లక్ష్మణ్ మరో 20 మంది,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తాళ్లరాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోటగిరి రామగౌడ్,మెండోర మండలం చాకిర్యాల్ గ్రామానికి చెందిన నోముల గంగారెడ్డి, బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన వారు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో చేరడం జరిగిందని తెలియజేశారు.

# ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిచే ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీది





నిజామాబాద్ , నవంబర్ 18 (సూర్య న్యూస్)నిజామాబాద్ పట్టణంలోని ఆటోనగర్ గార్డెన్ లో లారీ మెకానిక్ అసోసియేషన్ మరియు ఆటో పార్ట్స్ ఓల్డ్ మోటర్ పార్ట్స్ అసోసియేషన్స్ వారితో సమావేశం మైన నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానేమీ సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టి మీకు కావలసిన సదుపాయాలన్నీ చేకూర్చి మీ సమస్యలన్నీ తీరుస్తామని హామీ ఇచ్చారు .కెసిఆర్ ప్రభుత్వం మీకోసం ప్రత్యేకమైన సముదాయాన్ని ఏర్పాటు చేసి ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తామని మరెన్నో హామీలు ఇచ్చి మిమ్మల్ని మోసం చేశారు .అలాంటి పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది మీరందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలి.ఆటోనగర్ కాలనీల్లో పందులు కూడా స్వైరవిహారం చేస్తున్నాయి .దీంతో ఇంట్లో నుంచి బయటకు రావాడానికి సైతం జనం జంకుతుంటారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆటోనగర్ కోసం స్థలాని కేటాయించి అన్ని సదుపాయాలతో ఏర్పాటుచేసి ఒకే సముదాయంలో అన్ని రకాల దుకాణాలు ఒకే వద్ద ఉండేటట్టు చూస్తాను.ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిచే ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీది.ఇంటి స్థలాలు ఉన్నవారికి కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు అందిస్తామన్నారు.పిల్లల ఉన్నత చదువు కోసం ఐదు లక్షల రూపాయల వరకు అందిస్తామన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు ఉచిత వైద్య సహాయం అందిస్తాం పది సంవత్సరాల నుండి అధికారంలో ఉండి బిజెపి. బిఆర్ఎస్ . మిసమస్యలు పరిష్కరించలేదు.ఎన్నికలు పంపించగానే మీ వద్దకు వచ్చి మాయమాటలు చెబుతున్నారు.మీరందరూ ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు

## ప్రజా సంక్షేమమే మా ధ్యేయం



### .. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 18 (సూర్య మేజర్ న్యూస్) అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, కాంగ్రెస్ పాలన చేస్తుందని, నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుంటామని బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని బసాయిపల్లి, దుర్కి , దామరంచ ,అన్నారం, రైతు నగర్, చించోలి, కిస్టాపూర్ తదితర గ్రామాల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసుల బాలరాజ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో మహిళలు మంగళ హారతులతో, యువకులు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గం లోని కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా అధికార పార్టీ వారు కేసులు పెట్టి బెదిరించిన బెదరకుండా పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. దామరంచ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా ఉండడం గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయల పెన్షన్, వికలాంగులకు 5000 రూపాయల పెన్షన్, రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్, మహిళలకు ఉచిత ప్రయాణం, అక్క చెల్లెమ్మలకు వంట గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకు అందిస్తామన్నారు. వివాహం చేసుకునే ఆడపిల్లలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం ప్రభుత్వం తరపున పెళ్లి కానుకగా అందుతుందన్నారు. గత 30 సంవత్సరాలుగా బాన్సువాడ ఎమ్మెల్యేగా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి తన కొడుకులకు కొండలు, గుట్టలు, అప్పగించేసారని అన్నారు. చెక్ డాంల పేరుతో మంజీరా నదిని కొల్లగొట్టేసారని దాని ద్వారా పోచారం కుటుంబం వందల కోట్ల రూపాయలు అర్జించిందని విమర్శించారు. ప్రచార కార్యక్రమాల్లో పార్టీ నేతలు ప్రతాప్ సింగ్ రాథోడ్, మాసాని శ్రీనివాసరెడ్డి, మా సాని రవీందర్ రెడ్డి, ఎలమంచిలి శ్రీనివాసరావు, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బాన్సువాడ లో బిజెపి నేతల ప్రచారం



బాన్సువాడ టౌన్, నవంబర్ 18(సూర్య న్యూస్) బాన్సువాడ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ తరుపున ఆ పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. శనివారం పట్టణంలోని సంగమేశ్వర కాలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, బిజెపికి ఓటు వేసి ఎండలను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ప్రజల జీవితాల్లో వెలుగులు ఉండాలంటే, బిజెపి గెలిపించాలని వారు ఓటర్లకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నేతలు డాకయ్య, శ్రీనివాస్,శంకర్ గౌడ్, కోనాల గంగారెడ్డి, చిదుర సాయిలు, అర్సపల్లి సాయి రెడ్డి కార్యకర్తల పాల్గొన్నారు.

# పోచారం గెలుపు నల్లేరుపై నడకే





### ...... కౌన్సిలర్ నార్ల నందకిషోర్.

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 18 (సూర్య మేజర్ న్యూస్). బాన్సువాడ భరాసా అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు నల్లేరు పైన నడకేనని భారస నేత, బాన్సువాడ 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నార్లనంద కిషోర్ అన్నారు. శనివారం ఆయన స్థానిక రాజకీయాలపై సూర్య ప్రతినిధి తో ముచ్చటించారు. నియోజకవర్గంలో పదివేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, అభివృద్ధిలో రాష్ట్రంలోనే బాన్సువాడను 5వ స్థానంలో నిలిపిన ఘనత శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈరోజు ఏ గ్రామంలో చూసినా సిసి రోడ్లు, మెటల్ రోడ్లు దర్శనమిస్తూన్నాయని అన్నారు. విద్యా, వైద్య రంగాల్ని అభివృద్ధిపరిచి, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలకు పరిమితమయ్యే విద్యా సంస్థలను, కళాశాలను, నర్సింగ్ కళాశాలను బాన్సువాడలో ఏర్పాటు చేయించిన గొప్ప నాయకుడు అన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని కుల సంఘాలకు, మైనార్టీలకు భవనాలకు నిధులు కేటాయించాన్నారు. నియోజకవర్గం మాట అలా ఉంచితే బాన్సువాడ పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు. పట్టణంలోని సెంటర్ లైటింగ్ పట్టణానికి ఆకర్షణ అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు, కల్కి చెరువును అభివృద్ధి పరిచి పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా తాను ప్రాతినిధ్యంవహిస్తున్న 14 వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. కాలనీలో 100% సిసి రోడ్ పనులు, డ్రైనేజీ పనులు పూర్తి చేసామన్నారు. హనుమాన్ వ్యాయామశాల అభివృద్ధి కోసం కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేయించమన్నారు. ఇంటింటికీ త్రాగునీరు అందించడానికి ప్రత్యేక శ్రద్ధతో మిషన్ భగీరథ పనులు పూర్తి చేయించమన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అడిగింది తడువుగా, నిధులు మంజూరు చేయించి కాలనీలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన కొనియాడారు. ఆయన వద్దకు ఎవరు వెళ్లిన ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. నియోజకవర్గంలో ఏ వ్యక్తి అయినా అనారోగ్యం పాలైనప్పుడు నేనున్నానంటూ భరోసా ఇచ్చి, వైద్య సహాయం అందించడానికి సహాయపడే ఏకైక వ్యక్తి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే శ్రీనివాస్ రెడ్డి విజయం నల్లేరు పై నడికేనని, రికార్డ్ స్థాయి మెజార్టీ కోసం కృషి చేస్తున్నామన్నారు. మహోన్నత వ్యక్తిని గెలిపించుకోవాలని ప్రతిరోజు ప్రచారాలు నిర్వహిస్తూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## వరి పంటకు రూ.500 బోనస్ ముత్యాల సునీల్ కుమార్.





భీమ్‌గల్ ,నవంబర్ 18 (సూర్య న్యూస్). వేల్పూర్ మండలం అంక్సాపూర్, లక్కొర,అక్లుర్ మరియు మోర్తాడ్ మండలం గాండ్లపేట్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారని ఒకే కాంటాక్టర్ ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని అన్నారు. పసుపు పంటను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేశారని అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ మరియు 3 లక్షల వరకు వడ్డీ లేని రుణం కల్పిస్తామని తెలిపారు.వరి పంటకు ప్రతీ క్వింటాలుకు 500 బోనస్ చేస్తామని పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి 15000 రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 సాయం అందిస్తామని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని తెలిపారు. చేయూత పథకం ద్వారా పింఛను 4000 రూపాయాలు అందిస్తామని తెలిపారు. ఆరోగ్య పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.నియోజకవర్గంలో అహంకారాన్ని అంతమొందించి ప్రేమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో స్వచ్ఛందంగా సునీల్ కుమార్ సమక్షంలో మైనార్టీ సభ్యులు చేరికలు

బాల్కొండ, నవంబర్ 18(సూర్య న్యూస్) కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛందంగా ఎలాంటి పదవి బాధ్యతలు లేకున్నా ప్రజలకు సేవ చేసే మనస్తత్వం కలిగిన వ్యక్తి సునీల్ కుమార్ అని చేసిన కార్యక్రమాలు, బాల్కొండ నియోజకవర్గ ములో చేసిన ఆర్థిక హయం పనులకు ఆకర్షితులై వేల్పూర్ మండలం గ్రామానికి చెందిన మైనార్టీ సభ్యులు యూత్ యువకులు సభ్యులు ప్రజా నిలయం కార్యలయంలో సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ ఆహ్వానించారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని వారికీ సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారత కేవలం బిజెపితోనే సాధ్యం - అన్నపూర్ణమ్మ



భీమ్‌గల్,నవంబర్ 18 (సూర్య న్యూస్),బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమ్‌గల్ మండలం దేవక్కపేట్ మరియు %వీ+% తాండ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ప్రధాని మోదీ మహిళల సమానత్వం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం దేశమహిళలకు గర్వకారణమని అన్నారు. కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన సుమారు 200 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ నుండి అన్నపూర్ణమ్మ సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. అనంతరం కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఇందూరి గంగామణి గారికి కమ్మర్ పల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నియామక పత్రం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు కర్ణాటక రాష్ట్రంలో ప్రజలను మోసంచేసినట్టు తెలంగాణలో కూడా మోసంచేయడానికి ఆరు గ్యారంటీల పేరుతో ముందుకు వస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన ప్రతీ పనిలో 30% కమిషన్ తీసుకున్నాడని ఆరోపించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి మరియు అతని సోదరుడు నియోజకవర్గంలో యువతను గంజాయికి బానిసలుగా చేసారని మండిపడ్డారు. బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటేనని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ వస్తే ప్రతీ వ్యక్తికి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇస్తారా అని విమర్శించారు. బాల్కొండలో బిజెపిని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు, పెన్షన్లు మరియు రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. బాల్కొండలో బిజెపికి ఒక్కసారి అవకాశం ఇస్తే కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోలో కొత్తగా 400/-కే సిలిండర్ ఇస్తామని చెప్తున్నారని, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా ఇయ్యనిది మళ్ళీ గెలుస్తే ఇస్తామనడం కెసిఆర్ అసమర్ధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. బాల్కొండలో బీజేపీని గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి పనులు చేస్కోవచ్చని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,మండల అధ్యక్షులు కట్ట సంజీవ్, ములిగే మహిపాల్, కిషన్, నందు, లింబాద్రి, రెంజర్ల గంగాధర్, ఇందూరి నాగరాజ్, చింత ప్రవీణ్, కొత్తపల్లి అరుణ్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### నిజామాబాద్ రూరల్ లో భూపతిరెడ్డి ప్రచారం... భారీ సంఖ్యను హాజరైన ప్రజలు...

ఇందూర్ నవంబర్ 18 (సూర్యా న్యూస్) శనివారం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డి నిజాంబాద్ రూరల్ లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు మేనిఫెస్టోలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు .ప్రచారం కు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు .అడుగు అడుగున భూపతి రెడ్డికి ఘన స్వాగతం పలికారు .రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు పక్కగా అమలు చేస్తారని ప్రజలకు హామీ ఇచ్చారు.

# ప్రచారంలో కాంగ్రెస్ ముందంజ..

## చుక్కాపూర్ లో జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



సూర్య మేజర్ న్యూస్ మాచారెడ్డి మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మినుకూరి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రచారంలో ఓటర్లకు వివరించారు ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మిద్దె నవీన్ గౌడ్ ఇందూరి నరేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ బాల నర్సు బాలకిషన్ కాంగ్రెస్ గ్రామ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## పైసలకు లొంగే వ్యక్తిని కాదు...

## - ప్రజా సేవే నా లక్ష్యం....

## - బిజెపి అధికారంలోకి రాగానే అర్హులైన నిరుపేదలకు పక్కా ఇండ్లు నిర్మిస్తాం....

## - బాన్సువాడ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి యేండల లక్ష్మీనారాయణ...



నిజామాబాద్ ,నవంబర్ 18 (భారతి న్యూస్) : పైసలకు లొంగే వ్యక్తిని కాదు అని ప్రజా సేవే నా లక్ష్యమని బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి యేండల లక్ష్మీ నారాయణ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని రుద్రూర్ తో పాటు సిద్దాపూర్, సులేమాన్ ఫారం, రాయకూర్, రాయకూర్ క్యాంప్, రాణంపల్లి తదితర గ్రామాలలో బాన్సువాడ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పైసలకు లొంగే వ్యక్తిని కాదు ప్రజా సేవే నా లక్ష్యమని ఆయన వివరించారు. బీజేపి పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన నిరుపేదలకు పక్కాగా ఇల్లు నిర్మిస్తానని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షతులై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో నుండి పలువురు ఎండల లక్ష్మీనారాయణ సమక్షంలో బిజెపి పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి బీజేపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఆయన ఓటర్లను ప్రార్థించారు. ప్రచార కార్యక్రమంలో రుద్రూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు హరి కృష్ణ, సుధాకర్ గౌడ్, ఏముల గజేందర్, మాజీ సర్పంచ్ శంకర్ పటేల్, గణేష్, వడ్ల సాయినాథ్, బూత్ అధ్యక్షులు వంజరి శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## 6 గ్యారంటీలపైనే ఫోకస్...

## నియోజకవర్గంలో విస్తృత ప్రచారం..

ఆర్మూర్, నవంబర్18 (సూర్య న్యూస్): ఆర్మూర్ నియోజక వర్గంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు గ్రామ గ్రామాల్లో తిరుగుతూ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరుస్తామని స్పష్టం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన మేనిఫెస్టో పై ప్రత్యేక దృష్టి సారించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500 రుణం, 500 గ్యాస్ సిలిండర్ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం. గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఎల్లులేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షల రుణ సహాయం. రైతు భరోసా కింద ప్రతి పేట ఎకరానికి 15 వేల రూపాయలు, కవులు రైతులకు 12 000 వరి పంటకు 500 బోనస్. చేయూత పథకం ద్వారా నాలుగు వేలు నెలవారి పింఛన్లు 10 లక్షల రాజు ఆరోగ్య భీమా. యువ వికాసం ద్వారా విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో మూడు పాత మండలాలు రెండు కొత్త మండలాలు కలిపి ఐదు ఉన్నాయి. మాకులూర్ నందిపేట్ ఆర్మూర్ తో పాటు ఆలూరు డొంకేశ్వర్



మండలాలను కలుపుకొని సుమారు రెండు లక్షల 17వేల ఓటర్లు ఉన్నారు. అయితే కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఎవరికి వారే తగిన రీతిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ నుండి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి టిఆర్ఎస్ నుండి జీవన్ రెడ్డి బిజెపి నుండి పోటీపడుతున్నారు. టిఆర్ఎస్ అన్న గారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరి కుమార్ రెడ్డిలు 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ పడ్డారు. వీరిద్దరూ మంచి స్నేహితులుగా ఉండి రాజకీయ ప్రత్యర్థులుగా మారారు. మళ్లీ 2023లో ఇద్దరి మధ్య పోటీ నెలకొంది. 2018లో బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వినయ్ కుమార్ రెడ్డి ఎప్పుడు కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నారు. ముగ్గురు మధ్య రసవత్తరమైన పోటీ సాగుతున్నప్పటికీ ప్రచారంలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి ముందు వరుసలో ఉన్నాడని చెబుతున్నారు. ఎందుకంటే లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాడు. కడప గడపకు వెళ్లి తమ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలను ఫోకస్ చేస్తున్నాడు. ప్రత్యర్థుల వ్యాఖ్యలను తెప్పికొడుతూ తనదైన శైలిలో ప్రజలతో మమేకమవుతున్నాడు విశ్లేషకులు పేర్కొంటున్నారు. బిజెపి వైరస్ రూపాయి కారు ఒప్పందం ఉందన్న ప్రచార వస్త్రాన్ని వినియోగిస్తూ ముందుకు సాగుతున్నాడు. ఆర్మూర్ నియోజకవర్గంలో సుమారు 50 వేలకు పైబడి ముస్లిం క్రిస్టియన్ మైనార్టీ ఓటర్లు ఉన్నారు. వెరీ మద్దతు కోరుతూ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపిస్తూ ప్రజలకు వివరిస్తున్నాడు. ఏదేమైనప్పటికీ హార్మోన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభివృద్ధి ప్రచారంలో ముందున్నాడనే విషయాన్ని చెప్పుకోక తప్పదని ప్రజలు అంటున్నారు.

## పైసలకు లొంగే వ్యక్తిని కాదు...

## - ప్రజా సేవే నా లక్ష్యం....

## - బిజెపి అధికారంలోకి రాగానే అర్హులైన నిరుపేదలకు పక్కా ఇండ్లు నిర్మిస్తాం....

## - బాన్సువాడ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి యేండల లక్ష్మీనారాయణ...



నిజామాబాద్ ,నవంబర్ 18 (భారతి న్యూస్) : పైసలకు లొంగే వ్యక్తిని కాదు అని ప్రజా సేవే నా లక్ష్యమని బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి యేండల లక్ష్మీ నారాయణ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని రుద్రూర్ తో పాటు సిద్దాపూర్, సులేమాన్ ఫారం, రాయకూర్, రాయకూర్ క్యాంప్, రాణంపల్లి తదితర గ్రామాలలో బాన్సువాడ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పైసలకు లొంగే వ్యక్తిని కాదు ప్రజా సేవే నా లక్ష్యమని ఆయన వివరించారు. బీజేపి పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన నిరుపేదలకు పక్కాగా ఇల్లు నిర్మిస్తానని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షతులై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో నుండి పలువురు ఎండల లక్ష్మీనారాయణ సమక్షంలో బిజెపి పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి బీజేపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఆయన ఓటర్లను ప్రార్థించారు. ప్రచార కార్యక్రమంలో రుద్రూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు హరి కృష్ణ, సుధాకర్ గౌడ్, ఏముల గజేందర్, మాజీ సర్పంచ్ శంకర్ పటేల్, గణేష్, వడ్ల సాయినాథ్, బూత్ అధ్యక్షులు వంజరి శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో బీజేపీ ప్రచారం... పాల్గొన్న వడ్డీ మోహన్ రెడ్డి

ఎడపల్లి, నవంబర్ 18(సూర్య న్యూస్)ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అసెంబ్లీ ఎన్నికల ఎడపల్లి మండలంలోని అంబం, ఏఅర్పి క్యాంపు, దుబ్బాతండా, బ్రాహ్మణ పల్లి, జైతపూర్,ఎమ్మెస్సి ఫారం,ధర్మారం,వడ్డేపల్లి, జమ్లం,ఎడపల్లి గ్రామాల్లో వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి లు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలు తిరుగుతూ ఉంటే విశేష స్పందన లభిస్తుందని అశేష జనం హాజరై స్వాగతాలు పలుకుతున్నారని అన్నారు. గ్రామాల్లో తిరుగుతూ ఉంటే అనేక సమస్యలు ప్రజలు వివరిస్తున్నారని, అందరికీ అన్ని పథకాలు



అందడంలేదనేది స్పష్టం అవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ సర్కార్ రావడం ఖాయమని, అలాగే బోధన్ నియోజకవర్గం లో బీజేపీ జండా ఎగరడం ఖాయమన్నారు. ఈ క్రమంలో ప్రజల సమస్యలు ప్రతీ ఒక్కటి తీరుస్తామన్నారు.

# డెంటిస్ట్ కెరీర్ కు ఉన్నత మార్గాలు...

సమాజంలో దంత సమస్యలు పెరుగుతున్న కొద్దీ... ప్రస్తుతం డెంటిస్ట్ (దంత వైద్యం) కెరీర్.. జనరల్ సర్జన్‌లకు ఏమాత్రం తీసిపోకుండా సాగుతోంది. %దీుజఱ్‌ష్ట్రు%దీంతో బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ (బీడీఎస్) కోర్సులో చేరాలనుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. దంత సమస్యలు పెరగడం, డిమాండ్‌కు సరిపడా డెంటిస్టులు అందుబాటులో లేకపోవడంతో బీడీఎస్‌కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో.. డెంటిస్ట్‌గా మారేందుకు అందుబాటులో ఉన్న కోర్సులు.. ప్రవేశాలు.. ఉన్నత విద్య.. దంత వైద్య రంగంలో కెరీర్ స్కోప్‌పై స్పెషల్ ఫోకస్...

బైపీసీ విద్యార్థులు నీట్ ద్వారా బీడీఎస్ కోర్సులో చేరొచ్చు. బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్(బీడీఎస్) కోర్సును పూర్తి చేసినవారు దంత సంబంధిత వ్యాధులకు చికిత్సలను అందిస్తారు. వీరిని డెంటిస్ట్‌లుగా వ్యవహరిస్తారు. డెంటిస్ట్‌లు దంతవ్యాధుల నుంచి సంరక్షణ, దంత క్షయం, పళ్ల మధ్య ఖాళీలు, చిగుళ్ల సమస్యలు, దంతాల సర్దుబాటు, కృత్రిమ దంతాలు అమర్చడం వంటి సేవలు అందిస్తారు.

బీడీఎస్ :

కోర్సు వ్యవధి ఐదేళ్లు. ఇందులో ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్ ఉంటుంది. నాలుగేళ్ల కోర్సు తర్వాత ఇంటర్న్‌షిప్ ప్రారంభమవుతుంది. ఇంటర్న్‌షిప్‌లో విద్యార్థులు హౌస్ సర్జన్‌గా పనిచేయాల్సి ఉంటుంది. ఈ దశలో కాలేజీకి అనుబంధంగా ఉన్న లేదా నిర్దేశించిన హాస్పిటల్‌లో సీనియర్ డాక్టర్ పర్యవేక్షణలో విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకుంటారు. హౌస్ సర్జన్సీలో మూడు నెలలుపాటు గ్రామీణ ప్రాంతాల్లోని శాటిలైట్ క్లినిక్స్‌లో పని చేయాల్సి ఉంటుంది.

బోధించే అంశాలు..

అనాటమీ, హ్యూమన్ ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్, డెంటల్ అనాటమీ, ఎంబ్రియాలజీ అండ్ ఓరల్ హిస్టాలజీ, జనరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, డెంటల్ మెటీరియల్స్, జనరల్ అండ్ డెంటల్ ఫార్మాకాలజీ అండ్ థెరపెటిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఓరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ తదితర సబ్జెక్టులను బోధిస్తారు.

ఇంటర్న్‌షిప్ :

ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పంటి సమస్యలతో బాధపడుతున్న పేషెంట్లను కలుస్తారు. తద్వారా ఒక వ్యాధికి సంబంధించి అకడెమిక్‌గా నేర్చుకున్న విషయాలు, లక్షణాలను వాస్తవ పరిస్థితుల్లో గుర్తించడం, సదరు వ్యాధికి గురైన రోగులకు సీనియర్లు అందిస్తున్న చికిత్స తీరును పరిశీలించడం ద్వారా పూర్తిస్థాయి డెంటిస్ట్‌కు కావాల్సిన సామర్థ్యాలను అలవరచుకుంటారు. బీడీఎస్ తర్వాత ఉన్నత విద్య పరంగా మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్(ఎండీఎస్) కోర్సు అందుబాటులో ఉంది.



ఎండీఎస్ :

బీడీఎస్ పూర్తి చేసిన వారు మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్(ఎండీఎస్) కోర్సు చదివేందుకు అర్హులు. ఇందులో పలు స్పెషలైజేషన్‌స ఉంటాయి. అవి.. ఓరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడెంటిక్స్, పెన్‌డోడెంటిక్స్ అండ్ ప్రివెంటివ్ డెంటిస్ట్రీ, ఆర్థోడెంటిక్స్ అండ్ డెంటో ఫేషియల్ ఆర్థోపెడిక్స్, పరియోడెంటిక్స్, ఓరల్ అండ్ మ్యాక్సిల్లోఫేషియల్ సర్జరీ తదితరాలు. ఎండీఎస్ తర్వాత ఆసక్తి ఉంటే పీహెచ్‌డీ కూడా చేయొచ్చు.

ప్రవేశాలు :

దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)–యూజీలో సత్తా చాటడం ద్వారా బీడీఎస్ కోర్సులో ప్రవేశాలను సొంతం చేసుకోవచ్చు. అలాగే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్(ఎన్‌బీఈ) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)–పీజీలో ప్రతిభ చూపి ఎండీఎస్ కోర్సులో ప్రవేశించొచ్చు.



కెరీర్ అవకాశాలు..

బీడీఎస్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో అవకాశాలు ఉంటాయి. ప్రైవేట్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్/హౌస్ స్టాఫ్‌గా కెరీర్ ప్రారంభించొచ్చు. తర్వాత అర్హత, అనుభవం ఆధారంగా.. సీనియర్ డాక్టర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్/రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఓ) వంటి హోదాలు పొందొచ్చు. ప్రభుత్వ రంగానికి సంబంధించి పీహెచ్‌సీ, జనరల్ హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, జిల్లా ఆస్పత్రుల్లో డెంటల్ సర్జన్‌గా కెరీర్ ప్రారంభమవుతుంది. అనుభవం, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఉంటాయి. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లోని మెడికల్ సర్వీసెస్‌లో కూడా డెంటిస్ట్‌లు అవకాశాలు సొంతంచేసుకోవచ్చు. దీంతోపాటు సొంతంగా ప్రాక్టీస్‌ను ప్రారంభించొచ్చు. మెడికల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు, పరిశోధన సంస్థల్లో అవకాశాలు ఉంటాయి. టీచింగ్‌పై ఆసక్తి ఉన్నవారు బోధనా రంగంలో స్థిరపడొచ్చు. మెడికల్ కాలేజ్/ఇన్‌స్టిట్యూట్‌లలో క్లినికల్ అసిస్టెంట్/క్లినికల్ ట్యూటర్‌గా కెరీర్ ప్రారంభించవచ్చు.

నైపుణ్యత ఉండాలి...

నైపుణ్యతపైనే దంత వైద్యుల కెరీర్ ఆధారపడి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు కోర్సులో చేరిన తొలిరోజు నుంచే థియరీతోపాటు క్లినికల్ నాలెడ్జ్‌పై ఎక్కువగా దృష్టిపెట్టాలి. సబ్జెక్ట్‌పై పట్టు పెంచుకోవాలి. తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నైపుణ్యతను పెంచుకోవడమే ధ్యేయంగా క్లినికల్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.



ఇంటర్‌నషిప్‌లో నిరంతరం వార్డుల్లో పర్యటించి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లను పరిశీలించాలి. తద్వారా క్లినికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. నైపుణ్యత అలవడుతుంది. వృత్తిలో భాగంగా రోగులతో మాట్లాడటం, వారిలో నమ్మకం కలిగించడం ప్రధానం. కాబట్టి విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి. డెంటిస్ట్‌గా రాణించాలంటే ఎండీఎస్ కోర్సు చేయడం తప్పనిసరి.

ఈ స్కిల్స్ తప్పనిసరి :

సేవా దృక్పథం, ఓర్పు, ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత
దృఢ చిత్తంతో వ్యవహరించగలగడం
నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం
కమ్యూనికేషన్ స్కిల్స్
కష్టపడే మనస్తత్వం
కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి

## అన్న గెలుపు కోసం తమ్ముడు

### ..... హాట్రిక్ దిశగా వ్యూహాలు

### ..... విస్తృతంగా ప్రచారాలు





బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): పరిగె శంభురెడ్డి ఈ పేరు నియోజకవర్గంలోని ప్రజలందరికీ సుపరిచితమే. బాన్సువాడలో తిరుగులేని నేతగా పేరుగాంచి, ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి సోదరుడు శంభురెడ్డి. ప్రతి ఎన్నికల్లోను అన్న గెలుపు కోసం తనదైన శైలిలో రాజకీయాలను ముందుకు నడిపించడంలో నేర్పరి అని ఈయన పేరుగాంచారు. ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేకున్నా, ఎన్నికల్లో అన్న గెలుపు తన గెలుపుగా భావించి ప్రచారాలు నిర్వహిస్తారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి 40 ఏళ్ల రాజకీయాల్లో శంబురెడ్డి పాత్ర ప్రత్యేకమైనది అని చెప్పవచ్చు. ప్రతి ఎన్నికల్లోనూ అన్న గెలుపే లక్ష్యంగా, పావులు కదుపుతూ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారు. పోచారం ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రి పదవులు, స్పీకర్ పదవి చేపట్టిన, ఏనాడు రాజకీయ పదవులు కావాలని సోదరుడిని కోరినట్లు దాఖలాలు లేవు. అన్నను గెలిపించుకోవడమే లక్ష్యంగా, ప్రతి ఎన్నికల్లోనూ శక్తివంచన లేకుండా శ్రమిస్తారు. నియోజకవర్గంలో ఒక బలమైన సామాజిక వర్గంపై ఆయనకు మంచి పట్టు ఉండడంతో పోచారం గెలుపుకు కలిసి వచ్చే అంశంగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి భరాస అభ్యర్థిగా బాన్సువాడ నుంచి బరిలో ఉండడంతో ఆయన గెలుపు కోసం శంభురెడ్డి వ్యూహ రచన చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, రెండుసార్లు విజయం సాధించి, ఈ ఎన్నికతో హాట్రిక్ దిశగా దూసుకుపోతున్న పోచారం కు విజయం కట్టబెట్టాలని ఆ దిశగా పావులు కదుపుతున్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి చిన్నవయసులోనే 1977లో బాన్సువాడ మండలంలోని దేశాయిపేట సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై, . రాజకీయ అరంగ్రేటం చేశారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నుంచి, శంభు రెడ్డి ఆయన వెంటనే నడిచారు. 1994లో పోచారం మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు 1999, 2009లో కూడా ఆయన ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు శంభు రెడ్డి ఆయన విజయాన్ని కృషి చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోచారం 2011లో టిడిపికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తెరాసలో చేరారు. 2011లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కూడా శంభు రెడ్డి కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018 లో గెలిచిన అన్న ఈఎన్నికల్లో గెలిచి హాట్రిక్ సాధించిన నేతగా నిలబడాలని శంభు రెడ్డి ఆరాటపడుతున్నారు. పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత నియోజకవర్గంలో, పోచారం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ స్థానిక నేతలతో కలిసి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. రాజకీయాల్లో దూసుకుపోతున్న, పోచారం తనయలు సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్లతో రాజకీయ సంప్రదింపులు జరుగుతూ, పార్టీ బలాలు, బలహీనతలను అంచనా వేస్తున్నారు. పదివేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంని అభివృద్ధిపరిచి, రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిపిన పోచారం కు ఎన్నికల్లో విజయం నల్లేరు పై నడికేనని, మెజార్టీయే లక్ష్యం అని శంభురెడ్డి పేర్కొంటున్నారు.

# జీవన్ పేరులోనే విజయం ఉంది..

# ఆర్మూరులో జీవన్ రెడ్డి గెలుపు ఖాయం..





నిజామాబాద్, నవంబర్18 (సూర్య న్యూస్)ఎన్నికల ప్రచారం భాగంగా శుక్రవారం జీవన్ రెడ్డి నందిపేట్ లో రోడ్ షో నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతు బంధు ఎవరూ అడగముందే తెచ్చింది కేసీఆర్.

11 విడతల్లో 72 వేల కోట్ల డబ్బులు పడ్డాయి.రైతు బంధు దండగ అని దుబారా అని అంటాడు. రేవంత్ రెడ్డి బిచ్చం వేస్తున్నారు అంటడు.కాంగ్రెస్ వాళ్లకు రైతులు బిచ్చగాళ్ళ లెక్క కనిపిస్తున్నరు.

కాంగ్రెస్ వాళ్లది రైతులపై కుట్ర. ఎన్ని ఎకరాలు ఉన్నా 15 వేలు రైతులకు ఇస్తాం అంటున్నారు.కేసీఆర్ గారు ఎకరాకు అంటున్నారు. బాగా ఆలోచన చేయాలి.కరెంట్ బాధలు తప్పాయి, నీళ్ల బాధలు తప్పాయి. 24 గంటల కేసీఆర్ కావాలా, 3 గంటల కాంగ్రెస్ కావాలా..?కర్ణాటక ఎన్నికల్లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆరు గ్యారెంటీలు అని ప్రచారం చేశారు.

ఓటు వేసినందుకు అక్కడి ప్రజలు లబో దిబో అంటున్నారు.అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వబోతున్నాం.రాహుల్ గాంధీ జాడ లేదు, ప్రియాంక గాంధీ పత్తా లేదు. బి ఆర్ ఎస్ మన ఇంటి పార్టీ, కేసీఆర్ గెలిపించాలి.

9 ఏళ్లలో కరువు లేదు, కర్ఫ్యూ లేదు.బిజెపి, కాంగ్రెస్ ఓటు వేసి ఎందుకు రిస్క్ ఒక్కసారి గెలిపించండి అంటున్నారు, గెలిచాక %జుఇఃఎబంవఎవ% అంటారు.ఏరు దాటాక తెప్ప తగలేస్తారు. నమ్మితే మోస పోతాం.

ఈసారి బిజెపి డకౌట్ తప్పితే ఒకటో రెండో..పదిలో 7, 8 పనులు చేసిందు కేసీఆర్వచ్చే రోజుల్లో ఇంకా చేస్తాడు. కారును గెలిపిద్దాం.

# ఉమ్మడి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు బాలల లైంగిక వేధింపుల చట్టం, మాదక ద్రవ్యాల నిరోదక చట్టం గురించి






### న్యాయసలహాలు అందించిన..

### డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ లక్షీనర్సయ్య...

నిజామాబాద్ , నవంబర్ 18( సూర్యా న్యూస్)తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి. వైజయంతి ఆదేశాల మేరకు ఈ రోజు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మి నర్సయ్య, నిజామాబాద్ / కామారెడ్డి జిల్లాలోని కోర్టులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశములోబాలల లైంగిక వేధింపుల చట్టం మరియు మాదక ద్రవ్యాల నిరోదక చట్టం ( వైట్ కాలర్ చట్టాల గురించి కేసులలో తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిప్యూటి డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య మరియు ఆర్థిక నేరాల, వైట్ కాలర్ చట్టం గురించి బోధన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్డా? సమ్మయ్య వివరంగా తెలిపారు.ప్రతి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన విధులను శ్రద్ధతో నిర్వహించి, నేరస్తులకు శిక్షపడేటట్లు కృషి చేయాలని కోరినారు.ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవిరాజ్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు బంటు వసంత్,నంద రమేష్, జి. శ్యామ్రావు, కావేటి శేషు, అందె శ్రీనివాస్, నిమ్మ దామోధర్ రెడ్డి, డా? పి. సామయ్య,మహ్మద్ రహిముద్దిన్, డి. వీరయ్య, భూసారపు రాజేష్ గౌడ్, అశోక్ శివరాం నాయక్, చిదిరాల రాణి,పొరిక రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న మాచారెడ్డి ఆటో యూనియన్ సభ్యులు



మాచారెడ్డి సూర్య మేజర్ న్యూస్ మాచారెడ్డి మండల కేంద్రంలో నిన్న కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోపట్ల ఆకర్షితులై నా ఆటో డ్రైవర్ యూనియన్ అసోసియేషన్ మాచారెడ్డి సభ్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాచారెడ్డి చౌరస్తా నుంచి చిన్న మల్లారెడ్డి వరకు 60 ఆటో లతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆటో యూనియన్ లీడర్స్ మాట్లాడుతూ ఇప్పటికీ ఇన్ని ప్రభుత్వాలు వచ్చి వెళ్లినవి కానీ అటు కార్మికుల కోసం ఆలోచించిన ప్రభుత్వం లేదు అని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రతి ఆటో సభ్యునికి సంవత్సరానికి 12000 ప్రతి మేజర్ సిటీలో ఆటోనగర్ ఏర్పాటు సంక్షేమ బోర్డు మరియు ఇప్పటివరకు ఉన్న ట్రాఫిక్ ఛానల్ లపై 50 శాతం రాయితీ ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు ఇంత మేనిఫెస్టోను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు యూనియన్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాచారెడ్డి ఆటో యూనియన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు